మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శ

మృతురాలి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

తిరుమలగిరి(సాగర్), మే 24 : మండలంలోని చింతలపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండాల కృష్ణ తల్లి అవరమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య, పగడాల పెద్దిరాజు, మేక పోతుల కార్తీక్, పంగ లక్ష్మణ్, నల్లమోతు వెంకటయ్య, గుండాల శ్రీను, కొండా, కాశీం, దోతుల శ్రీను, గుండాల వెంకులు, రాము, దోతుల వెంకటేశ్వర్లు, రామయ్య పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్ల డబ్బులు ఖాతాల్లోకి బదిలీ చేయాలి

- గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్

మాడ్గులపల్లి, మే 24: రెండో విడత గొర్రెల యూనిట్ల కోసం డీడీ చెల్లించిన గొల్లకురుమల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయాలని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కుక్కడం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గంగాభవాని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ కోసం డీడీలు చెల్లించిన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో నగదును జమ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గంట ముసలయ్యయాదవ్, కడారి శ్రీను, బాల్యం వెంకన్న, కొమ్మనబోయిన వెంకన్న, గంట రాజు, ఊరిబండి శంకర్‌యాదవ్, మల్లయ్య, భిక్షంయాదవ్, గన్నెబోయిన సైదులుయాదవ్, చిర్ర వెంకన్న, పెద్ద భిక్షం, రాజు, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

కేవీకేలో రైతులకు అందుబాటులో విత్తనాలు

- ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్రీనివాస్‌రావు, లింగయ్య

కంపసాగర్ కేవీకేలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమంలో విత్తనాలతో రైతులు, శాస్త్రవేత్తలు

త్రిపురారం, మే 24 : రైతులకు మేలైన విత్తనాలు అందించాలనే ఉద్దేశంతో కృషి విజ్ఞాన కేంద్రంలో విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు మండలంలోని కంపసాగర్ కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ రావు, పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎన్.లింగయ్య అన్నారు. శుక్రవారం కేవీకేలో విత్తన మేళాలో వారు మాట్లాడారు. కేవీకే, పరిశోధన స్థానంలో జేజీఎల్ 27356 అతి సన్నగింజ రకం, కేఎన్ఎం 118 దొడ్డురకం, జేజీఎల్ 24423 దొడ్డు రకం విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి జిల్లాల నుంచి వచ్చిన రైతులకు విత్తనాలు చూపించి వాటి ప్రత్యేకతను వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త ఎస్.పల్లవి, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన

ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలను పరిశీలిస్తున్న ఆర్‌డీఓ రవి

రామగిరి, మే 24 : నల్లగొండ దేవరకొండ రోడ్డులోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో ఈనెల 27న జరగబోయే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను నల్లగొండ ఆర్‌డీఓ రవి శుక్రవారం సందర్శించారు. వసతులు, ఏర్పాట్లు ఇతర అంశాలను పరిశీలన చేశారు. పటిష్టంగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

బస్సులు ఆపడం లేదని ఆర్‌టీసీ ఎండీకి ఫిర్యాదు



ఎక్స్‌లో ఇబ్రహీంపేట యువకుడు పెట్టిన మెసేజ్ కు స్పందించిన సజ్జనార్

హాలియా, మే 24 : అనుముల మండలం ఇబ్రహీంపేట స్టేజీ వద్ద బస్సులు ఆపకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నామని ఇబ్రహింపేట గ్రామానికి చెందిన అంజద్‌ఖాన్ ఎక్స్‌లో ఆర్‌టీసీ ఎండీ సజ్జనార్, కలెక్టర్ చందనా దీప్తికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎండీ సజ్జనార్ దేవరకొండ, మిర్యాలగూడ, నల్లగొండ బస్సు డిపో మేనేజర్లకు విచారణ నిర్వహించి బస్సు ఆపని డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్స్‌లో ఎండీ సజ్జనార్ స్పందిస్తూ 'సారీ ఫర్ ద ఇన్ కన్వీనెన్స్' అంటూ మళ్లీ పేర్కొనడంతో యువకుడు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులంతా సజ్జనార్ సార్ లాగా స్పందిస్తే సమాజానికి మేలు జరుగుతుందన్నారు.

ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్


దేవరకొండ గ్రంథాలయంలో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), మే 24 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం దేవరకొండలోని గ్రంథాలయంలో పాఠకులను కలిసి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు టీవీఎన్.రెడ్డి, పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, గాజుల రాజేశ్, వేముల రాజు, కృష్ణ, నీలా రవికుమార్ తదితరులున్నారు.

- నల్లగొండ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, ఎంబీసీ రాష్ట్ర కన్వీనర్ కొండూరు సత్యనారాయణ వీటీ కాలనీ, పానగల్ రోడ్డు పలు కాలనీల్లో ప్రచారం చేశారు. వారి వెంట వాసుదేవ రెడ్డి, సతీశ్, బండ మధుసూదన్ రెడ్డి, లెంకల వెంకట్ రెడ్డి, నాగులపల్లి శ్యాంసుందర్, శ్రీపాద కృష్ణమాచారి, కాసాని రాజు, వంటల అవినాశ్, మేడి నర్సింహ, కట్లకుంట్ల సైదులు, అంబటి శివ, రాపోలు మధుసూదన్ పాల్గొన్నారు.

- జిల్లా కేంద్రంలోని ఎల్‌పీటీ మార్కెట్‌లో గల విన్నెర్స్ స్టడీ హాల్‌లో రాకేశ్ రెడ్డిని గెలిపించాలని గెలిపించాలని బీఆర్ఎస్‌వీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున గారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నోముల క్రాంతి యాదవ్, బొడ్డుపల్లి లింగయ్య, అఖిల్ రెడ్డి, ఆంజనేయులు, శివ కుమార్, రాము, పర్వేజ్ , ప్రశాంత్, మహేశ్, నాగు నాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డిని ఆశీర్వదించాలి

మిర్యాలగూడ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడి రాజీవ్ సాగర్, బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ కోరారు. మిర్యాలగూడ కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం అసోసియేషన్ సభ్యులతో సమావేశమై మాట్లాడారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అన్నబీమోజు నాగార్జునచారి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వేలాద్రి, సీనియర్ న్యాయవాదులు ఎల్లయ్య, రవినాయక్, కొంక వెంకన్న, నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గాప్రసాద్, ఎండీ.షోయబ్, గుండెబోయిన చందుయాదవ్, గౌస్, జెర్రిపోతుల రాములు గౌడ్, బాలె షహీద్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అసోసియేషన్ సభ్యులతో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవసాగర్, బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

నల్లగొండ వీటీ కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న రావుల శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ పానగల్ రోడ్‌లో ప్రచారం చేస్తున్న కొండూరు సత్యనారాయణ

నల్లగొండ స్టడీ హాల్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బొమ్మరబోయిన నాగార్జున

శిక్షణతో క్రీడా ప్రతిభ మెరుగు : ఎస్ఐ గోపాల్ రావు

కబడ్డీ శిక్షణను ప్రారంభిస్తున్న ఎస్.ఐ. గోపాల్ రావు

నిడమనూరు, మే 24 : క్రీడాల్లో ప్రతిభను మెరుగు పర్చేందుకు శిక్షణ దోహదం చేస్తుందని ఎస్ఐ గోపాల్ రావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కబడ్డీ మైదానంలో ఉచిత కబడ్డీ శిక్షణను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత హెచ్ఎం ఆలూరి అంకయ్య, కబడ్డీ కోచ్ ఎం.డి. షహీద్, గ్రౌండ్ కమిటీ సభ్యులు చాపల వెంకట్‌రెడ్డి, పోలెపల్లి యాదగిరి, పెదమాం రాజు, బొల్లం రవి, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు బిజిలి అశోక్, శేష రాజు దాసు, ఉన్నం ఈశ్వర్ ప్రసాద్, వెంపటి శంకర్, కరుణాకర్, శ్రీకాంత్, భాస్కర్ తదితరులున్నారు.

వేంకటేశ్వర స్వామి రథోత్సవం

స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

త్రిపురారం, మే 24: మండలంలోని బొర్రాయిపాలెంలోని భూదేవిశ్రీదేవి సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీవారి రథోత్సవం, దోపు కార్యక్రమాన్ని అర్చకులు ఫణికుమారచార్య, సంజయ్ త్రిపారి నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు స్వామివారి దర్శనానికి క్యూ కట్టారు. స్వామివారి భూదేవిశ్రీదేవి సమేతంగా ఊరేగింపు, దోపు ఉత్సవం నిర్వహించడంతోపాటు అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్‌పర్సన్ బిట్టు వసంతా రవికుమార్, కమిటీ సౌజన్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డితోపాటు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ముడిమల్ల బుచ్చిరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, ధర్మకర్తలు పేలపోలు సత్యనారాయణ, మొండికత్తి గురవయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు, ధనావత్ నీమానాయక్‌తోపాటు భక్తులు పాల్గొన్నారు.

పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు : డీఎల్‌పీఓ రాఘవరావు

త్రిపురారం, మే 24 : పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని డీఎల్‌పీఓ రాఘవరావు అన్నారు. మండలంలోని అల్వాల్‌పాడు, అంజన్‌పల్లి, లచ్యాతండా గ్రామాల్లో శుక్రవారం ఎంపీడీఓ రాజేంద్ర కుమార్‌తో కలిసి ఆయన పర్యటించి ఆయా గ్రామాల్లోని నర్సరీలు, పల్లె ప్రకృతివనాలు, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠ ధామం, పాఠశాలలు, విద్యుత్ వ్యవస్థను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలుగకూడదని, అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చూసుకునే బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శులదేనన్నారు. ప్రత్యేక అధికారుల సహాయంతో గ్రామంలోని అన్ని వసతులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రంచాయతీ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు పుస్తకాల అందజేత

గుర్రంపోడ్, మే 24 : పాఠశాలలు తెరిచే లోగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించనున్నట్లు ఎంఈఓ తరి రాము అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రంలో శుక్రవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు సమభావన సంఘాల ద్వారా కుట్టిస్తున్న యూనిఫామ్స్‌ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నోముల యాదగిరి, హెచ్ఎంలు అయిటిపాముల యాదగిరి, శ్రీనివాస్,గణేశ్, ఏపీఎం యాదయ్య, జ్యోతి, నాగేశ్వర్‌రావు, యాదగిరి, మల్లేశం, యాదయ్య,శంకర్,అనంతరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

- హాలియా : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల కోసం వచ్చిన పుస్తకాలు మండల విద్యాధికారి బాలూ నాయక్ హెచ్ఎంలకు అందజేశారు. మండలానికి మొదటి దఫా 7,646 పాఠ్యపుస్తకాలు వచ్చినట్లు పేర్కొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి: ఎస్ఐ మోహన్‌బాబు

మిర్యాలగూడ, మే 24: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు అన్నారు. పట్టణంలో ప్రధాన కూడళ్లల్లో శుక్రవారం వాహనలు తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వారికి, ఆర్‌సీ లేని వారికి 30 మందికి రూ.7వేల జరిమానా విధించినట్లు తెలిపారు. వాహనదారులు ప్రతి వాహనంపై నంబర్ ప్లేట్ ఉండాలని, ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నజీర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి, మే 24 : మండలంలోని చిన్న అడిశర్లపల్లి సమీపంలోని పెండ్లిపాకల ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన పెరిక శ్రీను(35), అదే గ్రామానికి చెందిన చిలుముల కనకయ్యతో కలిసి దేవరకొండలోని ఎల్ ఐసీ కార్యాలయానికి వచ్చి తిరిగి గ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో పెండ్లిపాకల ఎక్స్ రోడ్డు వద్ద అంగడిపేటకు వెళ్తున్న ఎలిమినేటి అనిల్ బైక్‌పై అతి వేగంగా వచ్చి శ్రీను బైక్‌ను బలంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో శ్రీను తలకు తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కనకయ్యకు కాలు విరిగి గాయాలయ్యాయి. వెనుక నుంచి డీ కొట్టిన అనిల్‌కు సాదారణ గాయాలు కావడంతో 108లో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీను బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపారు.

భక్తిశ్రద్ధలతో భాగవత సప్తాహం

రామగిరి, మే 24 : భాగవత సప్తాహం నల్లగొండలో శుక్రవారం ప్రారంభమైంది. రామగిరిలోని అక్కినేపల్లి లక్ష్మణ్‌రావు స్వగృహ ప్రాంగణంలో ఈ నెల 30 వరకు జరిగే ఈ కార్యక్రమాలు, పూజలను ప్రముఖ ప్రవచకులు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యులు ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రారంభించారు. సాయంత్రం జరిగిన పూజల్లో శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యులు భగవత భక్తి ప్రవచనాలు చేశారు. కాగా 29న సప్తహం కార్యక్రమానికి త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి, అహోబిలం రామనుజ జీయర్‌స్వామి, అష్టక్షరీ జీయర్ స్వామి హాజరవుతారని తెలిపారు. అలాగే భక్తులకు అన్నప్రసాదంతోపాటు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో శ్రీదేవి, లక్ష్మణ్‌రావు భక్తులు పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రుడికి చేయూత

చిట్యాల, మే 24 : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన జన్నపాల మహేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతడి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో చిన్ననాటి మిత్రులు 2006-07 సంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సీ విద్యార్థులు రూ. 23 వేలు విరాళాలు సేకరించి మహేశ్‌కు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఉయ్యాల నరేశ్, ఉయ్యాల లింగస్వామి, జిట్టగోని వెంకటేశ్, రొయ్య నరేందర్, అంతటి నరేశ్, వడ్డేపల్లి నాగరాజు, పాలకూరి శ్రీహరి పాల్గొన్నారు.

నేరేడుగొమ్ము ఎంపీపీగా బిక్కునాయక్

ఎంపీపీ బిక్కునాయక్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి, చిత్రంలో ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(నేరేడుగొమ్ము), మే 24: నేరేడుగొమ్ము ఎంపీపీగా వాంకుణావత్ బిక్కునాయక్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం డీఎల్‌పీఓ రామ్మోహన్‌రావు సమక్షంలో నిర్వహించిన ఎన్నిక కాచరాజుపల్లి గ్రామానికి చెందిన వాంకుణావత్ బిక్కునాయక్ ఎంపీపీగా, పేర్వాల గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఇస్లావత్ సరోజను వైస్ ఎంపీపీ గా ఎన్నుకున్నారు. గత ఎంపీపీ బాణావత్ పద్మ, వైస్ ఎంపీపీ ముత్యాలమ్మపై అవిశ్వాస నెగ్గడంతో వారి స్థానాలు ఖాళీ అయ్యాయి.ఎన్నికల అధికారి వారికి ఎన్నిక పత్రాన్ని అందజేశారు.

అనంతరం కార్యాలయంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, ఎంపీటీసీలు యుగేంధర్‌రెడ్డి, రమేశ్, దేవరకొండ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జాన్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, శ్రీశైలం యాదవ్, జడ్పీటీసీ బాలూనాయక్, నాయకులు పాపానాయక్, హరికృష్ణ, రమేశ్, సుభాశ్, బస్వారెడ్డి, కొండల్‌రెడ్డి, పాషా పాల్గొన్నారు.

ఆసిఫ్ నెహర్ కాల్వను పూర్తి చేసి సాగునీరందిస్తాం..

- ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం, మే 24 : మండలంలోని 5 గ్రామాల రైతులకు సాగు నీరందించే అక్కెనపల్లి ఆసిఫ్ నెహర్ కాల్వ నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరలో సాగు నీరు అందిస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు గ్రామాలకు అనుసంధానం చేసే ప్రధాన రహదారులకు నిధులు మంజూరైనట్లు త్వరలో పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, అన్నెబోయిన సుధాకర్, పాదూరి శంకర్‌రెడ్డి, నరిగె నర్సింహ, గూని వెంకటయ్య, భూపతి అంజయ్యగౌడ్, చింత ధనుంజయ్య, పెరుమాండ్ల నరేశ్, పుల్లూరి దేవేందర్, బొడ్డు నగేశ్, నిమ్మల మధు, గణేశ్ పాల్గొన్నారు.

మండల సమాఖ్య తీరుపై ఎంపీపీ అసహనం

మండల సమాఖ్య ఏపీఎం లక్ష్మీనారాయణను ప్రశ్నిస్తున్న ఎంపీపీ బొల్లం జయమ్మ

నిడమనూరు, మే 24 : ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వకపోతే పారదర్శకత ఎలా వస్తున్నదని ఎంపీపీ బొల్లం జయమ్మ మండల సమాఖ్య తీరుపై అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏపీఎం లక్ష్మీనారాయణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత యూనిఫామ్ తయారీ పనులు మహిళా సంఘాలతో చేపడుతున్నట్లు నివేదించారు. ఎంపీపీ కలుగజేసుకుని యూనిఫామ్ తయారీ పనులు నాలుగు గ్రామాలతో పాటు మండల సమాఖ్యలో కొనసాగుతున్నట్లు వివరించారు. దాంతో మండల పరిషత్ కార్యాలయానికి సమాచారం లేకుండా నిర్వహించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన సమాధానమిచ్చారు. అంతకు ముందు ప్రభుత్వ శాఖల అధికారులు పురోగతిపై నివేదికలను సభకు వినిపించారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి సమస్యల పరిష్కారానికి పనిచేయాలన్నారు. వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు. మండల పరిషత్ పాలక వర్గ చివరి సమావేశం కావడంతో ఎంపీటీసీలను అభినందించారు. సమావేశంలో ఎంపీపీ జి.వెంకటేశం, ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి, వైద్యాధికారి డాక్టర్ మాధవ్ కుమార్, పశువైద్యాధికారి మేగ్యానాయక్, ఇన్‌చార్జి ఎంపీఓ సైదులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సైదాబేగం, ఎంపీటీసీలు పెదమాం యాదయ్య, చంద్రశేఖర్, మంజుల శ్రీనివాస్, మజ్జిగపు లక్ష్మి, బత్తిని రాధ, విశ్వనాధుల రాణి, సుగుణ తదితరులున్నారు.

మర్రిగూడ ఎంపీపీగా రాజమణి

రాజమణితో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు

మర్రిగూడ, మే 24 : మండలంలోని తిరుగండ్లపల్లి ఎంపీటీసీ గండికోట రాజమణీహరి కృష్ణ ఎంపీపీగా ఎన్నికయ్యారు. స్థానిక ఎంపీడీఓ కార్యా